TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com
TELANGANA CAPITAL NEWS
హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 58 | మంగళవారం, జూన్ , 11 , 2024 | కంప్లమెంటరీ కాపీ | పేజీలు : 4


2వ పేజీలో...

## ట్రక్కును ఢీకొట్టిన బస్సు
## నలుగురు మృతి

అయోధ్య : రోడ్డుపై ఆగి ఉన్న ట్రక్కుని బస్సు ఢీకొట్టడంతో నలుగురు మృతి చెందిన ఘటన సోమవారం పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై జరిగింది. అయోధ్య నుంచి వస్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వేపై బరేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్సేపూర్ గ్రామ సమీపంలో ఆగి ఉన్న హైవే (ట్రక్కు)ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో నలుగురు మరణించినట్లు అధికారికంగా ధ్రువీకరించబడింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు.


2వ పేజీలో...

## బాధ్యతలు స్వీకరించిన
# ప్రధాని మోడీ

స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం
ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని

న్యూఢిల్లీ, : భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది.



## ప్రధాని మోడి తొలి విదేశీ
# పర్యటన
## ఈ నెల 14న ఇటలీకి..!

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి మోడి తొలి విదేశీ పర్యటనకు రంగం సిద్ధమైంది. ఈ నెల 13 నుంచి 15 వరకు ఇటలీలోని పుగ్లియాలో జీ 7 కూటమి సమావేశాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 14 న ప్రధాని మోడి ఇటలీ పర్యటన ఖరారైనట్లు తెలుస్తున్నది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల సమూహం అయిన జీ 7 సదస్సులో పాల్గొనాల్సిందిగా ఇటలీ పిఎం జార్జియా మెలోని గత ఏప్రిల్ నెలలో ప్రధాని మోడిని ఆహ్వానించారు.

2వ పేజీలో...


2వ పేజీలో...

## కేంద్ర మంత్రులకు
# సిఎం రేవంత్
# శుభాకాంక్షలు

సమస్యల పరిష్కారానికి
కృషి చేయాలని సూచన

హైదరాబాద్, : కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ నుంచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మకు అభినందనలు తెలియజేశారు. విభజన చట్టం అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధుల విడుదలకు కృషి చేయాలని కోరారు.

నడ్డా కేబినేట్‌లో చేరడంతో
మారనున్న బిజెపి
నితీశ్, బాబులను
రెచ్చగొడుతున్న ఇండికూటమి
మీడియాతో మంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ: బీజేపీలో సంస్థాగతంగా కీలక మార్పులు జరగబోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో మరొకరిని తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాఖకూ కొత్త సారథి నియామకం జరగబోతుందన్నారు. మంత్రివర్గ ప్రమాణస్వీకారం పూర్తయిన నేపథ్యంలో పార్టీ సంస్థాగత మార్పులపై త్వరలోనే కసరత్తు చేసి కొత్తవారిని నియమిస్తారని స్పష్టం చేశారు. ఇండియా కూటమిది దివాళాకోరు రాజకీయమని విమర్శిం చారు. ప్రధాని ప్రమాణస్వీకారానికి ప్రతిపక్షం రాకపోవడం ఇదే మొదటిసారి అన్నారు.




## బిజెపిలో సంస్థాగత మార్పులకు
# రంగం సిద్ధం

2వ పేజీలో...



## సెమీ రెసిడెన్షియల్
# విద్యావిధానంపై సమీక్ష
## ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య
## టెన్త్‌లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులతో సిఎం రేవంత్

హైదరాబాద్, : ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9వ తేదీ నుంచి ప్రారంభమైన జయశంకర్ బడి బాట కార్యక్రమం.. 20వ తేదీ వరకు కొనసాగు తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, తాను ప్రభుత్వ బడుల్లోనే చదివామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పదవ తరగతిలో 10జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతోసీఎం రేవంత్ ఇంట రాక్ట్ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లి దండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాల న్నారు. నారాయణ, చైతన్య స్కూల్స్ లో చదివితే ఫోటో దిగి నా పిల్లలని చెబుతారని.. కానీ, ప్రభుత్వ స్కూల్స్ లో చదివి రాణిస్తే నా పిల్లలని చెబుతానన్నారు. 90 శాతం ఐఏస్, ఐపీఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారేనని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వాహణ మహిళా సంఘాలకే ఇచ్చామన్నారు. విద్యకు కేటాయించే నిధుల్లోఎక్కువ శాతం జీతాలకే అవు తోందన్నారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. అది, పెట్టుబడని చె ప్పారు. విద్యపై నిరంతరం పర్యవేక్షించేందు కు ఓ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నా రు సీఎం. గత పాలనలో ప్రభుత్వ బడులు పూర్తిగా నిర్వీర్యం అయ్యా యని... విద్యార్థులు లేరనే నేపంతో బడులను మూసేశారని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ కు పంపిస్తే.. అప్పుల పాలవుతారని చెప్పారు.



## మోడీ కేబినేట్‌లో
# చేరడం అదృష్టం

కేరళ అభివృద్ధికి తనవంతు కృషి
దుష్ప్రచారాలను నమ్మొద్దన్న మంత్రి సురేశ్ గోపి

న్యూఢిల్లీ, : మోడీ కేబినేట్‌లో చేరడం ఓ అదృష్టమని కేరళ బిజెపి నుంచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నటుడు సురేశ్ గోపి అన్నారు. కొన్ని మీడియా ప్లాట్ ఫామ్స్‌లో తనపై అప్పడే దుష్ప్రచారాలు మొదలు పెట్టామని అన్నారు. తనపై వస్తున్న తప్పడు ప్రచారాలను కేంద్రమంత్రిసురేశ్ గోపి ఖండించారు. కేంద్రమంత్రివర్గం నుంచి తాను రిజైన్ చేస్తారంటూ వస్తున్న వార్తలను తప్ప బట్టారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేరళ అభివృద్ధి చేసేందుకు తాము కలిసి కట్టుగా ఉన్నామని ట్వీట్ చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని త్రిస్సూర్ ఎంపీగా గెలుపొందారు. దీంతో తొలిసారి మోదీ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 'కొన్ని మీడియా సంస్థలు తాను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానంటూ తప్పడు వార్తను ప్రచారంలోకి తెచ్చాయి.

2వ పేజీలో...


2వ పేజీలో...

## చురుకుగా నైరుతి
# రుతుపవనాలు
## పలు జిల్లాల్లో రానున్న రోజుల్లో వర్షాలు



హైదాబాద్, : తెలంగాణలోని పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నాయి రుతుపవనాలు.నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఇక రానున్న ఐదు రోజుల పాటు ఈ రాష్ట్రాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే.. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంపై ఉపరితల ఆవ ర్తనం కొనసాగుతున్నందున రెండు రోజులపాటు ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో.. రుతుపవనాలు వేగంగా విస్త రించడం, ఉపరితల ఆవర్తనం కార ణంగా తెలంగాణ ప్రభుత్వం పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

# బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ

**మొదటిపేజీ తరువాయి...**

కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగాపీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలో పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధుల విడుదల దస్త్రంపై తొలి సంతకం చేశారు. దీంతో 9.30 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందుతుంది. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. 'రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ రంగానికి మరింత కృషి చేస్తాం. మాది కిసాన్ కళ్యాణ్‌కు పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం.. అందువల్ల బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంతకం చేసిన మొదట్గి÷ల్ రైతు సంక్షేమానికి సంబంధించినది కావడం సముచితం.' అని ప్రధాని పేర్కొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

## అధిక ఉత్పత్తి తోనే ఏరియా అభివృద్ధి
## మందమరి ఏరియా జీఎం మనోహర్



మందమర్రి జూన్ 10: మందమర్రి ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ అంకితభావంతో పనిచేయాలని ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. సోమవారం ఏరియాలోని శాంతి కానీ దానిని సందర్శించారు. గణికి సంబంధించిన ప్లాన్లను పరిశీలించారు. రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను గని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద రహిత ఉత్పత్తి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులు ఉద్యోగులు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని కోరారు. పని స్థలాలను పక్క పర్యవేక్షణ చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి ఉద్యోగులు తీసుకువెళ్లాలని చెప్పారు. విధి నిర్వహణలో తొందరపాటు చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమస్త మనది అనే భావనతో పని చేస్తే సత్ఫలితాలు సాధిస్తామని చెప్పారు. గనులలో ప్రమాదాల నివారణకు సంబంధించి పగడ్బందీ సాంకేతిక రక్షణ చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. సమిష్టి కృషితో ఉద్యోగు లు అధికారులు పరస్పరం సహకరించుకుంటూ విధినిర్వహణలో ముందుకు సాగితే అభివృద్ధికి ఏలాంటి డోకా ఉ ండదని చెప్పారు. అనంతరం గనిలో దిగి పని స్థలాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శాంతి కని ఏజెంట్ విజయ ప్రసాద్. గని మేనేజర్ సంజయ్ కుమార్ సి హ్నా. గ్రూపు ఇంజనీర్ బసవరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజమండ్రి వద్ద పెరుగుతున్న గోదావరి

రాజమండ్రి, : రాజమండ్రి వద్ద గోదావరిలో క్రమేపీ నీటిమట్టం పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి నీరు చేరడంతో నీటిమట్టం పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద 13.79 మీటర్లకు నీటిమట్టం చేరింది.గోదావరి డెల్టాలోని మూడు కాలువలకు బ్యారేజ్ నుండి 8వేల క్యూసెక్కుల సాగు నీరు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టాకు 2 వేల 500, పశ్చిమ డెల్టాకు 4 వేలు, మధ్య డెల్టాకు 15 వందల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో నుండి వస్తున్న నీరు వ్యవసాయ అవసరాల కోసం కాలువలకు విడుదల చేస్తున్నారు. దీనితో బ్యారేజ్ నుండి సముద్రంలోకి ఒక చుక్క నీరు వదలడం లేదు. సాగునీరు వస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. గోదావరితో పాటు కృష్ణా నదిలోనూ వరద పెరుగుతోంది. టీవల కురిసిన వర్షాల వల్ల జలాశయాలకు వరద

## శ్రీశైలంలోరి వచ్చి చేరుతున్న వరద

నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద నీరు స్వల్పంగా ప్రారంభమైంది. ఎగువ పరివాహక ప్రాంతమైన సుంకేసుల జలాశయం నుంచి 4,052 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది. వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల నుంచి సుంకేసుల జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండగా.. ఆ నీటిని శ్రీశైలం జలాశయంలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయాని ఇన్‌ఎ÷-లో 4,052 క్యూసెక్కులు ఉండగా.. దిగువగా నీటిని విడుదల చేయడం లేదు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. సోమవారం ఉదయం 6 గంటల సమయానికి 809 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా? ప్రస్తుతం 33.7180 టీఎంసీలుగా నమోదైంది.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి...**

తెలంగాణలోని రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉంది. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా.. హైదరాబాద్‌లో మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో జీహెచ్‌ఎంసీని 040-21111111, 9001136675 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఇక ఏపీలో కూడా కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ.. రుతుపవనాల ప్రభావంతో రాయలసీమలో వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రెండు రాష్ట్రాల్లోనూ ఉ ష్ణోగ్రతలు పడిపోయాయి. ఇక తెలంగాణలో పగటిపూట 27 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ నమోద వుతుంది. ఏపీలో 27 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ నమోదవుతోంది. తెలంగాణలో సోమ, మంగళవారాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సిద్దిపేట, యాదాద్రి భువ నగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 2లక్షల ఇన్సూరెన్స్

## కార్యకర్తలకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే కొత్త

సిద్దిపేట, : బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని కడుపులో పెట్టుకొని చూస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కాస కల్యాణ్ బీఆర్‌ఎస్‌లో కీలక కార్యకర్తగా పార్టీకి సేవలు అందిస్తూ ఇటీవలేరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కల్యాణ్‌కు బీఆర్‌ఎస్ పార్టీలో పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునేది కేవలం బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపది వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. గ్రామాల్లోని ప్రజలు అధైర్య పడకుండా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల తస్యనారాయణ, నంట బాపురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాస కిష్టయ్య, కాస నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రచ్చపల్లిలో మొదలైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**-మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



మంథని,జూన్ 10:మంథని మండలం రచ్చపల్లి గ్రామపంచాయతి పరిధిలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్లశ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సబ్ రిజిస్టర్ మంథని కార్యాలయంలో ప్లాట్స్ కు మొట్ట మొదటి రిజిస్ట్రేషన్ చేపించడం జరిగినది. ఇట్టిసందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియచేసారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, మండల కాంగ్రెస్ అధ్యకులు ఐలి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యకులు రాంపెల్లి నాగరాజు, మాజీ వార్డ్ సభ్యులు సల్వాల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనవెన రమేష్ , మీడియా ఇంచార్జ్ ఆరేళ్ల కిరణ్ గౌడ్. బిట్టుపల్లి గ్రామశాఖ అధ్యకులు పోగుల మహేందర్,కనవెన మల్లేష్, శనిగరం తిరుపతి పాల్గొన్నారు.

# ప్రధాని మోడి తొలి విదేశీ పర్యటన

**మొదటిపేజీ తరువాయి...**

దీనికి సమ్మతించిన ఆయన మెలోనికి కృతజ్ఞతలు కూడా తెలిపిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత స్థితిగతులు, అంతర్జాతీయ వాణిజ్యం, వాతావరణ మార్పులు, రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల ప్రభావం, తదితర అంశాలపై చర్చించనున్నారు. కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా ఈ కూటమిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. ఈ సదస్సుకు జీ 20 ఫోరమ్‌లోని దక్షిణాఫ్రికా, బ్రెజిల్ కూడా హాజరుకానున్నాయి. ఈ సమావేశాల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో మోడి సమావేశమయ్యే అవకాశం ఉన్నది. కాగా, ఈ నెల 15న స్విట్జర్లాండ్‌లో ఉక్రెయిన్ శాంతి సమావేశం జరుగుతున్నది. దానికి మోడి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తున్నది. జూన్ 14న జీ 7 సమావేశంలో పాల్గొననున్న ప్రధాని.. వెంటనే భారత్‌కు తిరిగిరానున్నారు.

# మోడీ కేబినేట్‌లో చేరడం అదృష్టం

**మొదటిపేజీ తరువాయి...**

అది పూర్తిగా అబద్ధం. ప్రధాని మోదీ నాయకత్వంలో కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తాము కృతనిశ్చయంతో ఉన్నాం' అని సురేష్ గోపి తన పోస్టులో తెలిపారు. కాగా కేరళ నుంచి బీజేపీ తొలి లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సురేష్ గోపీ త్రిస్సూర్‌లో 74 వేల ఓట్లతో విజయం సాధించారు. లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యే ముందు సురేష్ గోపీ 2022 వరకు రాజ్యసభ ఎంపీగా కూడా ఉన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కేంద్ర మంత్రిగా సురేష్ గోపి ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానిగా మోదీ మూడోసారి ఆదివారంన ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీయేలోని మిత్ర పక్షాలకు 11 మందికి మంత్రి పదవులు దక్కాయి. కేంద్ర మంత్రుల్లో 43 మంది పార్లమెంట్‌లో మూడు పర్యాయాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన వారు కాగా, 39 మంది ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారు.

# బిజెపిలో సంస్థాగత మార్పులకు రంగం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌ను ఇండియా కూటమి రెచ్చగొడు తుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు, నితీష్‌తో పొత్తు పెట్టుకున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాణానికి ముందు కొత్త కేబినెట్‌కు మోదీ దిశానిర్దేశర చేశారని.. మంత్రులు నడుచుకోవాల్సిన విధానంపై హితబోధ చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ కేబినెట్‌లో మరోసారి చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కేబినెట్ మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు రెండోసారి కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్‌లో ఎలాంటి శాఖ ఇచ్చిన సమర్ధవంతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నా నన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సజావుగా ధాన్యం కొనుగోళ్లు

## గతం కన్నా మిన్నగా సేకరణ
## హరీష్ రావు పనిపాటలేక విమర్శలు
## మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్, : ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ ప్రభుత్వం కొత్త రికార్డు సాధించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. గతాన్ని మించి ధనాయం కొనుగోళ్లు జరిగాయని అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావుకు పనీపాట లేలని.. అందుకే ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత పార్టీలో ఉనికి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు.

బీఆర్‌ఎస్ పరిస్థితి ఎందుకు ఇలా అయిందోనని హరీష్ తన మామని నిలదీయాలన్నారు. గాయిగాయి చేయడం హరీష్ మానుకోవాలని హితవు పలికార్గు÷ళిడు(సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో లబ్ది కోసమే హరీష్ రాజీనామా డ్రామా చేశారని విమర్శలు చేశారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్‌కి లేదని చెప్పారు. పనికిమాలిన విషయాలు మానేసి లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిన అంశంపై కేటీఆర్,

హరీష్ చర్చించుకోవా లన్నా రు. పదవి ఉండాలి, ప్రజల్లో సానుభూతి ఉండాలనే హరీష్ ఆరాటపప దుతున్నారని అన్నారు.తమ ప్రభుత్వంలో 69 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చామని స్పష్టం చేశారు. తన మామ సీఎంగా ఉన్న ప్పుడు రైతుబంధు ఎప్పుడు ఇచ్చారో హరీష్ చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కొండలు, గుట్టలకు రైతుబంధు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. ఆగస్టు15వ తేదీనమాజీ ఎమ్మెల్యేకావడానికి హరీష్ మానసికంగా సిద్ధంగా ఉండాలని ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు.

# 5కోట్ల భూమికి ఉద్యోగుల ఎసరు

## పైవేట్ వ్యక్తులకు పట్టాలు చేసిన ఘనుల
## పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన

హైదరాబాద్, : మణికొండ పోకలవాడలో భారీ భూదందా వెలుగలోకి వచ్చింది. ధరణి పోర్టల్?లో గోల్మాల్ చేసి కోట్లు విలువ చేసే ల్యాండ్ ను కబ్జా చేశారు. కలెక్టర్లు ఎలక్షన్ హడావిడిలో ఉండగా ధరణిలో పాస్ బుక్కులు జారీ చేశారు.

రంగారెడ్డి జిల్లా ఇద్దరు కలెక్టర్లు సంతకాలతో పాస్ బుక్కులు జారీ అయ్యాయి. 5 ఎకరాలు ల్యాండ్ కోసం 3 కోట్లు డీల్ చేశారు. ఉద్యోగులు కొంత డబ్బు తీసుకున్న తర్వాత కలెక్టర్ల సంతకాలతో పాస్ బుక్కులు జారీ అయ్యాయి. బ్లాక్ లిస్టులో ఉన్న ల్యాండ్ కు పాసు బుక్కులు జారీ కావడంతో ఎమ్మార్వో కంగుతున్నారు. దీనిపై పోలీసులకు ఎమ్మార్వో ఫిర్యాదు చేయడంతో ఈ దందా వెలుగులోకి వచ్చింది. ఇద్దరు ధరణి ఉద్యోగులతో పాటు మరో 8 మందిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అంతేకాకుండా ల్యాండ్ ను తమ పేరుపై రిజిస్టర్ చేసుకున్న ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల పాత్రపై సైబరాబాద్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి...**

ప్రాజెక్టుల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రమాణం చేశారు. ప్రధాని తర్వాత ప్రమాణం పూర్తిచేసిన 71 మంది కేంద్రమంత్రుల్లో 30 మందికి క్యాబినెట్ హోదా దక్కింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర కేబినెట్ బెర్త్ దక్కించుకున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమర్, కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు భూపతిరాజు శ్రీనివాసవర్మకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, రావాల్సిన నిధులపై శక్తివంచన లేకుండా కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా కోరారు. మోదీ 3.0 క్యాబినెట్ లో తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలు.. ఏపీ నుంచి ఒక బీజేపీ ఎంపీ, పొత్తులో భాగంగా ఇద్దరు టీడీపీ ఎంపీలకుఅవకాశం లభించింది. దీంతో కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కిషన్ రెడ్డి, కింజారపు రామ్మోహన్ నాయుడు కు కేబినెట్ హోదా దక్కగా.. బండి సంజయ్ కుమర్ కు స్వతంత్ర హోదా, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ కు సహాయక మంత్రులుగా అవకాశం లభించింది. కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# ముగిసిన ఎటెస్ పిజిసెట్ పరీక్ష

హైదరాబాద్, : టీఎస్ పీజీఈసెట్ -2024 ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్, వరంగల్‌లో ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మ్, ఎం ఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన సెషన్‌లో జియో ఇంజినీరింగ్ అండ్ జియో ఇన్ఫర్మెటిక్స్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌లో 7,461 మంది అభ్యర్థులకు గానూ 7179 మంది హాజరయ్యారు. 96.22 శాతం మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్‌లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ వంటి కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌కు 5477 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 4898 మంది హాజరయ్యారు. 89.43 శాతం మంది పరీక్ష రాశారు.

# ట్రక్కును ఢీకొట్టిన బస్సు

**మొదటిపేజీ తరువాయి...**



గాయపడినవారిని వెంటనే ఘాజీపూర్ జిల్లా ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరగడంతో అక్కడ క్షతగాత్రుల ఆర్తనాదాలు మిన్నంటాయి. వారి కేకలు విన్న సమీపంలో జనం గుమిగూడారు. ఇంతలో పోలీసు బృందం సహాయంతో, వాహనాలను హైవేపై నుండి తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. బస్సులో పలు ప్రాంతాల కు చెందిన 25 మంది అయోధ్యను సందర్శించి తిరిగి వస్తున్నారు. వీరంతా బీహార్‌లోని విక్రమ్‌గంజ్‌కు వెళుతున్నట్లు సమాచారం. ఉదయం 5 గంటలకు బరేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్సేపూర్ గ్రామ సమీపంలోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం జరిగింది. బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. గాయపడినవారందరినీ మౌ, ఘాజీపూర్ జిల్లా ఆసుపత్రులకు తరలించినట్లు రూరల్ అదనపు సూపరింటెం డెంట్ బల్వంత్ చౌదరి తెలిపారు. ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. మృతులను గుర్తిస్తున్నారు.

## సంపాదకీయం

శనివారం, జూన్ 1, 2024

# ఓటమి ఎరుగని నాయకురాలు

ఆమె ఒక రాష్ట్రపు తొలి మహిళా ముఖ్యమంత్రి. దేశంలో ముఖ్య మంత్రి పదవిని చేపట్టిన ద్వితీయ మహిళ. ఐదున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలు. భారత దేశాన్ని అప్రతి హతంగా కొంతకాలం ఏలిన దేశ తొలి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ కి అత్యంత సన్నిహితురాలు, విశ్వస నీయురాలు. ఆమెనే ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశాగా పేరెన్నిక గన్న నందిని సత్పతి. నందిని సత్పతీ (1931 జూన్ 9 –2006 ఆగస్టు 4), జూన్ 1972 నుంచి డిసెంబరు 1976 వరకు ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. 1931 జూన్ 9న ఆమె జన్మించారు. ఆమె తండ్రి పద్మభూషణ్ కలాండి చరణ్ పాణిగ్రాహి ఒడిశాకు చెందిన సుప్రసిద్ధ వ్యక్తి. ఆమె తాత స్వనేశ్వర్ పాణిగ్రాహి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆమె మామ భగవతి చరణ్ పాణిగ్రాహి ఒడిశాలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకులు. ఆమె రెండుసార్లు ధెంకనల్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 1972 లో, సార్వత్రిక ఎన్నికల్లో ఒడిశాలోని నలుగురు మాజీ ముఖ్య మంత్రులతో ఆమె ఒంటరి పోరాటం చేసి విజయం సాధించారు. రావెన్షా కళాశాలలో ఒడియాలో ఆర్ట్స్ లో మాస్టర్స్ డిగ్రీ చదివేటప్పుడు, ఆమె కమ్యూనిస్ట్ పార్టీ విద్యార్థి శాఖ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1951లో కళాశాల విద్యకు రుసుములు పెరిగిన నేపథ్యంలో ఒడిశాలో విద్యార్థులు నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఆ తరువాత అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపుదాల్చింది. ఆ ఉద్యమానికి నందిని నాయకత్వం వహించారు. ఆ సమయంలో ఆమెపై లాఠీ చార్జి కూడా జరిగింది. మిగిలిన ఆందోళన కారులతో పాటు నందినిని కూడా జైలులో పెట్టారు. అక్కడే మరో విద్యార్థి నాయకుడు దేవేంద్ర సత్పతీని కలిశారు ఆమె. తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. దేవేంద్ర ధేన్కనల్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎంపిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. నందిని సత్పతి 1962 లో రాజ్యసభలో ప్రవేశించారు. 1966 లో ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత, నందిని సత్పతిని తన మంత్రివర్గంలో సమాచార, ప్రసార ఉప మంత్రిగా, తదుపరి మంత్రిగా నియమించు కున్నారు. నందిని సత్పతిని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ రాజకీయములో కుడి భుజంగా భావించే వారు. బిజు పట్నాయక్ మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నుండి నిష్క్రమించిన కారణంగా 1972 లో నందిని సత్పతి ఒడిశాకు తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి (జూన్ 1972 నుండి 1976 డిసెంబర్వ) అయ్యారు. అలా ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉన్నారు. భారత దేశంలో ముఖ్యమంత్రి అయిన రెండవ మహిళగా చరిత్రలో నిలిచారు. ఆమె వ్యక్తిత్వంలో ఫైర్ బ్రాండ్ నాయకత్వాన్ని గుర్తించిన ఇందిరా గాంధీ ఆశీస్సులతో నందిని ముఖ్యమంత్రిగా తొలి సారిగా జూన్ 14, 1972 లో బాధ్యతలు స్వీకరించారు. భారత దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఆమె పదవీకాలం ఒక సంవత్సరంలో ముగిసింది. మార్చి 6, 1973 నుండి డిసెంబర్ 16, 1976 వరకు ఆమె రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. నందిని సత్పతిని 'ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశా' అని పిలిచేవారు. నందిని సత్పతి రాజకీయాలలోనే గాక ఒక రచయితగా గుర్తింపు పొందారు. ఆమె తస్లిమా నస్రీన్ నవల లజ్జాను ఒడియాలోకి అనువదించారు. అది ఆమె చేసిన ప్రధాన సాహిత్య రచన. నందిని సత్పతి సాహిత్య రచనలు ఇతర భాషల లోకి అనువదించబడి ప్రచురించ బడ్డాయి. ఓడియా సాహిత్యానికి ఆమె చేసిన కృషికి, ఆమె 1998 లో సాహిత్య భారతి సమ్మన్ అవార్డును అందుకుంది. నందిని సత్పతి ముఖ్యమంత్రిగా ఒడిశా రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆమె ముఖ్య మంత్రిగా పనిచేసినప్పుడు, ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రకటించిన జాతీయ అత్యవసర పరిస్థితి ఆమె రాజకీయ జీవితంలో కష్టతరమైన సవాలు. కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేయడంతో ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. అల్లకల్లోల సమయంలో ఆమె చేసిన మితిమీరిన చర్యలకు ఆమె ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమె చేసిన పనితీరు దాదాపు ప్రతి రంగంలోనూ వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, మహిళల సాధికారత, గ్రామీణ వృద్ధి, కళ ,సంస్కృతి , విద్య వంటి రంగాలలో, ఆమె విశేషమైన చర్యలు తీసుకున్నారు. ఆ కార్యక్రమాలు నేటి వరకు ప్రజల జ్ఞాపకాలలో మరవలేనిది రాజకీయ పరిశీకులు పేర్కొంటారు. రైతులు లేదా వ్యవసాయ దారులు కాని భూములను తమ ఆధీనంలో ఉంచిన కొద్దిమంది వ్యక్తుల చేతుల నుండి భూములను విడిపించే ప్రత్యేకమైన భూ సంస్కరణల చట్టాన్ని తీసుకురావడం ఒక చరిత్రగా ఒడిశా రాష్ట్ర ప్రజలలో మిగిలి పోతుంది. తన యాభై-ఐదు సంవత్సరాల రాజకీయ జీవితంలో, ఆమె ఎన్నికలలో ఒక్క ఓటమిని కూడా ఎదుర్కోలేదు. ఎన్నికలలో ఆమె నలుగురు మాజీ ముఖ్యమంత్రులతో పోరాడి వారందరినీ ఓడించిన రికార్డును సొంతం చేసుకున్నారు. నందిని సత్పతి 2006 ఆగస్టు 4 న భువనేశ్వర్‌లోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

# రాజకీయ అనుభవశాలి

గోగినేని రంగనాయకులు... ఈ పేరు అంతగా ప్రాచుర్యం లేనిది. ఈ పేరు చెపితే దేశంలో గుర్తు పట్టే వారు దాదాపు ఉండక పోవచ్చు. ఆయన ఒక నిబద్ధత కలిగిన పాతతరం రాజకీయ నాయకులు. ఆయనను భారత రైతాంగ ఉద్యమపితగా భావిస్తారు. సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన ప్రజాప్రతినిధి. లోక్‌సభలోనూ, ఇటు రాజ్యసభలోనూ 60 ఏళ్ళు రైతుల పక్షాన పోరాడిన నాయకులు. రాజకీయ అవగాహన కలిగిన వారికి ఇప్పుడు ఆయనెవరో స్ఫురణకు వచ్చి ఉంటుంది. రైతాంగ విధానాలకు మద్దతు నిచ్చిన ఆయనే సుధీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా. ఆచార్య రంగా (నవంబరు 7, 1900 – జూన్ 9, 1995) భారత స్వాతంత్ర్య సమర యోధులు, పార్లమెంటు సభ్యులు, రైతు నాయకుడు. 1935లో తొలిసారి కేంద్ర శాసనసభకు సభ్యులై అప్పటి నుంచి మరణించే వరకు నిరంతరం పార్లమెంటేరియన్ గానే కొనసాగారు. రంగా, 1900, నవంబరు 7 న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించారు. నిడుబ్రోలులో ప్రాథమిక విద్యను ముగించుకొని, గుంటూరు ఆంధ్రా క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రు లైనారు. 1924లో భారతీ దేవితో రంగా వివాహం జరిగింది. 1926 లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం నుండి అర్ధ శాస్త్రములో బి.లిట్ పొంది భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ప్రధానంగా హేతువాది. 1930లో మహాత్మా గాంధీ పిలుపుకు స్పందించి రంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1933లో రైతు కూలీ ఉద్యమానికి నేతృత్వం వహించారు. కిసాన్ కాంగ్రేస్ పార్టీని స్థాపించారు. రైతుకూలీల పరిస్థితిపై గాంధీతో చారిత్రాత్మక చర్చలు జరిపారు. ఈ చర్చలలోని ముఖ్యాంశాలపై "బాపు దీవెనలు" అన్న పేరుతో రంగా ఒక పుస్తకాన్ని వెలువరించారు. ఆంధ్రలో తొలిసారి రాజకీయ పాఠశాలలను ప్రారంభించిన ఖ్యాతి రంగాదే. నిడుబ్రోలులో రామనీడు పేరుతో రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసారు. 1933వ సం.లో రంగా స్థాపించిన రాజకీయ విద్యాలయాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు , కొణిజేటి రోశయ్య కూడా రంగా శిష్యులే. ఆ పాఠశాల గత మధుర స్మృతులకు సజీవ సాక్ష్యంగా నేటికి నిడుబ్రోలులో కొనసాగుతుంది. తొలి రాజకీయ పాఠశాలలో పుచ్చలపల్లి సుందరయ్యతో సహా కొందరు కమ్యూనిసులూ పాల్గొన్నారు. రంగా ఆంగ్లంలోను, తెలుగులోను మంచి రచయిత. 'హరిజన నాయకుడు' అనే నవల కూడా రాశారు. ఆంధ్ర రాజకీయాలలో గాంధీ అనుచరుడిగా పట్టాభి సీతారామయ్య ఉండగా, రంగా గాంధీకి సన్నిహితుడు కాలేక పోయారు. అయినా పార్టీ సిద్ధాంత పరంగా గాంధేయుని గానే కొనసాగారు. సుభాస్ చంద్రబోస్ అంటే ఇష్టపడేవారు. 1937 నుంచి వాహిని అనే పత్రికను నడిపారు. 1938 నాటికే ఇందులాల్ యాగ్నిక్‌తో కలిసి కిసాన్ సభలు నిర్వహించారు. ప్రకాశం పంతులుతో కలిసి ఆంధ్ర రాజకీయాలలో కీలక పాత్ర వహించిన రంగాకు చాలా మంది శిష్యులు ఉండేవారు. గౌతు లచ్చన్న, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కందుల ఓబుల రెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డి, ఎన్.వి. నాయుడు, నీరుకొండ రామారావు, బీశెట్టి అప్పారావు, పి.రాజగోపాల నాయుడు ఇత్యాదులు ఎందరో రంగా పిలుపు నందుకొని రాజకీయాలలో ప్రవేశించారు. స్వాతంత్ర్య పోరాటంలో నిర్విరామంగా పాల్గొన్న రంగా అనేక పర్యాయాలు జైలు పాలయ్యారు. జైళ్ళలోకూడా రాజకీయ ఖైదీలకు పాఠశాలలు నిర్వహించారు. ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. మద్రాసు లోని పచ్చయప్పాస్ కళాశాలలో ఆర్థిక శాస్త్రాచార్యుడిగా చేరి నాలుగేళ్ళ పాటు ఉన్నప్పుడు రంగాకు విద్యార్థిగా అన్నాదొర్కె తమిళనాడు ముఖ్యమంత్రి) ఉండేవారు. రంగా, అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్య వ్యవస్థాపకులలో ఒకరు. 1946లో కోపెన్ హేగెన్‌లో జరిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సదస్సులో, 1948లో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక సంస్థ సదస్సులోనూ, 1952లో ఒట్టావాలో జరిగిన అంతర్జాతీయ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులోను, 1954లో న్యూయార్కులో జరిగిన ఇంటర్నెషనల్ పెజెంట్ యూనియన్, 1955లో టోక్యోలో జరిగిన ఆసియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంటు లోను భారత దేశం తరఫున ప్రతినిధిగా పాల్గొన్నారు.

స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికలు వచ్చేనాటికి ముఠా తగాదాల కారణంగా రంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి కృషీకార్ లోక్ పార్టీ స్థాపించారు. ఆ ఎన్నికలలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో మాత్రమే కృషీకార్ లోక్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. తరువాత సహకార రంగ వ్యవసాయానికి బద్ధ వ్యతిరేకి అయిన రాజాజీతో కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించారు. రంగా స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులై ఒక దశాబ్దం పాటు నిర్వహించారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ 25 స్థానాలలో గెలిచి బలమైన ప్రతి పక్షముగా రూపుదిద్దు కొన్నది. 1972లో రంగా తిరిగి కాంగ్రెస్ (ఐ)లో చేరి, ఇందిరా గాంధీ కి సన్నిహితులై చివరి వరకూ కాంగ్రెస్ లోనే కొనసాగారు. నెహ్రూ నాయకత్వాన్ని, ఆయన ప్రతిపాదించిన సహకార వ్యవసాయాన్ని కాదని దేశ వ్యాప్తంగా స్వతంత్ర పార్టీ ఏర్పడగా, దానికి తొలి అధ్యక్షులుగా ఆచార్య రంగా ఉన్నారు. రాజగోపాలా చారి, మినూ మసానీ, పీలూ మోడీ, రత్నస్వామి, బెజవాడ రామచంద్రా రెడ్డి మొదల్కెనవారు ఎందరో రంగాతో చేతులు కలిపారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పడిన పార్టీలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కూడా తొలిదశలో ఉన్నారు. క్రమేణా స్వతంత్ర పార్టీకి రంగా దూరం అవుతూ వచ్చారు. జాతీయ నాయకులలో అంబేద్కర్‌తో రంగా సన్నిహితంగా ఉండేవారు. రాజ్యాంగ సభకు అంబేద్కర్ పేరును ప్రతిపాదించడంలో ఆయన కీలకపాత్ర వహించారు. ఆంధ్రలో సంస్కరణ వివాహాలను రంగా ప్రోత్సహించారు. 1952 నుండి 62 వరకు తెనాలి, 62 నుండి 67 వరకు చిత్తూరు, 67 నుండి 70 వరకు శ్రీకాకుళం, 80 నుండి 84, 84 నుండి 89 వరకు, 89 నుండి 91వరకు మూడుసార్లు వరుసగా గుంటూరు లోకసభ నియోజకవర్గ స్థానాలకు ప్రాతినిథ్యం వహించారు. 1946లో కోపెన్ హేగన్‌లో జరిగిన వ్యవసాయ సమాఖ్యలో పాల్గొన్నారు. 1952లో కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో పాల్గొని అటావా నగరంలో ప్రసంగించారు. 1954లో న్యూయార్క్‌లో జరిగిన అంతర్జాతీయ రైతు సమాఖ్యలో ప్రధానోపన్యాసం చేశారు. 1955లో టోక్యోలో జరిగిన 'ఏషియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంట్' సభలో సుదీర్ఘోపన్యాసం చేశారు. రైతు సమస్యల్ని అంతర్జాతీయ సభ ల దృష్టికి తీసుకువచ్చారు. పొగాకు, పత్తి రైతుల, చేనేత కార్మికుల సమస్యలకు అధిక సమయాన్ని వినియోగించారు. ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ పుంఖాను పుంఖంగా రచనలు చేశారు. రైతులు విప్లవోద్యమాలలో నిర్వహించిన పాత్రను అధ్యయనం చేసి రివల్యూషనరీ పెజంట్స్, ది క్రెడో ఆఫ్ వరల్డ్ పెజంట్స్ అనే గ్రంథాలు రాశారు. రంగా సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యునిగా రికార్డు సృష్టించి, గిన్నీస్ బుక్‌లోకి ఎక్కారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి పదవులు లేకుండా ప్రతిష్ఠాత్మకమైన నీతివంతమైన రాజకీయాన్ని పాటించి,95 సంవత్సరాల వయస్సులో ఆయన అనారోగ్యంతో 1995 జూన్ 9వ తేదీన నిడుబ్రోలులోని ఆయన స్వగృహమైన గోభూమిలో తుది శ్వాస విడిచారు.

# నోటాకు ప్రాధాన్యత ఇవ్వండి!

ప్రజల కోసం, ప్రజల వలన, ప్రజల చేత ఏర్పాటైన ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సు కోరి పని చేయాలి. ఒకసారి ఎన్నికైన తర్వాత అయిదేళ్ల వరకూ తమను ఎవరూ ఏమీ చేయలేరని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక నియంత లాగా వ్యవహరిస్తున్నారు. దీంతో పనులు చేసుకునే సామాన్య ప్రజానీకం ఇబ్బందికి గురవుతున్నారు. స్వాతంత్ర్యం రాక పూర్వం మన దేశ ప్రజలకు అధికారం గురించి తెలియదు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా ఎన్నో పోరాటాల ద్వారా వచ్చిన స్వాతంత్ర్యం అనంతరం, ఒక్కసారిగా వచ్చిన అధికారాలతో ఎక్కువ మంది అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. నేరుగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారు తప్ప మిగతా పరిపాలకులు పాలనలో గొప్ప మార్పులు తీసుకురాలేక పోయారు. వలస పాలకుల ప్రభావం, మన నిరక్షరాస్యత తోడుగా పేదరికంతో ప్రజలు ఇతరుల మభ్యపెట్టే మాటలతో, పలుకుబడితో వచ్చిన వారి మాటలను విని ఓటు వేసేవారు. మోసపోయే వారు. అభివృద్ధికి నోచుకోక మనం చాలా కాలం వృధా చేసుకున్నాం. కానీ ప్రస్తుత కాలంలో బాగా మార్పులు కనబడుతున్నాయి. ప్రజలు సైలెంట్‌గా ఎగ్జిట్ పోల్స్‌కు అందని విధంగా తీర్పును ఇస్తున్నారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు మనకు ఇష్టం లేకుంటే మన భారత ఎన్నికల సంఘం 'నోటా' కు ఓటు వేసే సదుపాయం 2013 సంవత్సరంలో కల్పించిందని తెలిసిన విషయమే. అయితే భారత ఎన్నికల సంఘం 'నోటా'కు ఎక్కువ ఓట్లు పోల్ అయినప్పటికీ తర్వాత శ్రేణిలో ఉన్న ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటిస్తున్నారు. అంటే పోలైన 100 ఓట్లలో 'నోటా'కు 90 ఓట్లు పోలైనా, పోటీలో ఉన్న మిగతా అభ్యర్థులలో ఎక్కువ వచ్చిన వారిని గెలిసినట్లుగా ప్రకటిస్తారు. దీంతో ఓటర్ల ఉత్సుకత, ఉద్దేశం పూర్తవ్వడం లేదు. దీంతో ఎన్నికలకు దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. పార్టీలన్నీ కూడా నేరచరితులను, సేవాభావం లేని వారిని అభ్యర్థులుగా ప్రకటించడంతో ఓటర్ల నిర్లిప్తతతో ముఖ్యంగా నగరాలలో పోలింగ్ శాతం నమోదుకావడం లేదు. పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే 'నోటా'కు ఎక్కువ ఓట్లు నమోదైనట్లయితే ఓటర్లు పోటీలో ఉన్న అభ్యర్థులందరినీ తిరస్కరించినట్లే. కాబట్టి మన ప్రజాస్వామ్యంలో ఓటుకు విలువనిస్తూ తిరిగి కొత్త అభ్యర్థులతో మళ్ళీ ఎన్నికలు నిర్వహించాలి. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆయా రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో కల్పిత అభ్యర్థిగా 'నోటా'కు కనుక శక్తి చేకూరితే ఆయా పార్టీల వారు తమ అభ్యర్థులను ప్రకటించేముందు జాగ్రత్త పడతారు. 2024 మూడవ విడత పార్లమెంటు ఎన్నికల్లో సూరత్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడంతో మిగతా స్వతంత్ర అభ్యర్థులు కూడా వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో విత్‌డ్రా చేసుకోని పార్టీ అభ్యర్థి ఒక్కరే పోటీలో ఉండడంతో అక్కడి ఎన్నిక ఏకగ్రీవమైంది. కొంతమంది నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో, ఒక పార్టీ అభ్యర్థి నామినేషన్‌ని తిరస్కరించడంతో ప్రజాస్వామ్యవాదులు ఎన్నికైన అభ్యర్థిపై అయిష్టత చూపుతున్నా అక్కడి ఓటర్లు, విద్యావంతులు రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకోలేక పోయామని తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. 'నోటా'ను ఒక కల్పిత అభ్యర్థి కింద పరిగణించి ఎన్నిక జరిపితే 'నోటా' కంటే పోటీలో ఉన్న ఆ ఒక్క అభ్యర్థికి ఓట్లు ఎక్కువగా వస్తే గెలిచినట్లుగా ప్రకటించాలని లేదా 'నోటా'కు ఆ అభ్యర్థి కంటే ఎక్కువ వచ్చినట్లయితే ఆ ఎన్నిక చెల్లకూడదని మళ్ళీ ఎన్నికలు జరపాలని ప్రముఖ రచయిత శివ ఖేర సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి. చంద్రచూడ్ దానిని ఎన్నికలకు సంబంధించిన విషయమని చెప్పి ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు పంపించారు. ప్రస్తుతం ఆ అంశం వారి పరిశీలనలో ఉన్నట్లుగా భావిద్దాం.

ఈ లోక్‌సభ ఎన్నికలలో 'నోటా'కు ఓటు వేయడం వలన ప్రయోజనం లేదని ఓటర్లు భావించడంతో 'నోటా'కు ఓటు పర్సెంటేజ్ పెరగలేదు. అయితే ఇప్పటికే లోకల్ బాడీ ఎన్నికలకోసం అమల్లో ఉన్న మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు, ఢిల్లీ, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా రాబోయే పంచాయతీ ఎన్నికలలో 'నోటా'ను ఒక కల్పిత అభ్యర్థిగా పరిగణించి ఎన్నికల ఫలితాలను వెలువరించాలి. దాంతో ఓటు నమోదు శాతం పెరుగుతుంది. ఓటు పోలింగ్ శాతం పెరుగుతుంది. ఎన్నికల ఖర్చు అరికట్టినట్లవుతుంది. ఎన్నికల్లో అభ్యర్థుల కోసం వేలం పాటలను అరికట్టవచ్చును. అప్పుడే సామాన్యుడు ఎన్నికల్లో పోటీలో ఉండే అవకాశాలుంటాయి. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు యం. పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలకు కూడా ప్రతులు పంపడం జరిగింది. "రేపు రాబోయే కాలంలో 'నోటా'కు ఒక ప్రాధాన్యత కలిగిస్తే రాబోయే ఎన్నికలలో రాజకీయపార్టీల అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం ఒక పెద్ద ఛాలెంజ్ అవుతుంది."

# చేప మందుపై పునరాలోచించాలి

నేటి కాలమాన పరిస్థితుల్లో మానవ సమాజాన్ని అనేక రోగాలు చుట్టుముడుతున్నాయి. అనేక రోగాలకు ఆధునిక వైద్య విధానంతో నయం జరుగుతోంది. అయినా కొన్ని రోగాలు ఏలాంటి మందులకు లొంగవు. అవీ రోగనిరోధక శక్తిని దాటి దీర్ఘకాలిక జబ్బుగా మారి మానవ సమాజాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి. అలాంటిదే ఆస్తమా. ఇది భయంకరమైన వ్యాధి కోవకు చెందినదే. ఈ వ్యాధిని నయం చేయడానికి ఆయుర్వేద వైద్యం పేరుతో తెలంగాణలో చలామణి అవుతున్న చేప మందు ప్రసాదం విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీన్ని ప్రతి ఏటా బత్తిన సోదరులు మృగశిర కార్తె రోజు పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా ఉబ్బసం వ్యాధి గ్రస్తులకు ఇది దివ్య ఔషధంగా చెప్తారు. ఈ ఏడాది జూన్ 8,9 తేదీల్లో హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పంపిణీ జరగనుంది. ఈ మందు కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి జనాలు వస్తుంటారు. ఇందుకు ప్రభుత్వం సైతం అధికారికంగా ఏర్పాట్లు చేస్తుంది. అయితే, ఎన్ని ఏర్పాట్లు చేసినా రద్దీ ఎక్కువై విపరీతమైన కాలుష్యం ఏర్పడుతుంది. తద్వారా వ్యాధి మరింత పెరగవచ్చని నిపుణులంటున్నారు.

వాస్తవంగా వర్షాకాలం ప్రారంభం కాగానే ఆస్తమా వ్యాధిగ్రస్తులు అనేక అవస్థలు పడుతుంటారు. ఈ సమయంలో ఉపశమనం కోసం వారిలో ఏ మందు ఇచ్చినా వేసుకునే బలహీనత ఏర్పడుతుంది. దీన్ని ఆసరాగా చేసుకుని చేప మందు ఆస్తమా వ్యాధిని తగ్గిస్తుందని బత్తిని సోదరులు ప్రచారం చేసుకుంటూ ఏళ్ళ తరబడి నుంచి పంపిణీ చేస్తున్నారు. ఈ చేప మందులో ఉబ్బసాన్ని తగ్గించే మందు ఏది లేదని ప్రయోగశాలలో ప్రయోగపూర్వకంగా నిర్ధారించబడింది. ఈ క్రమంలో జన విజ్ఞాన వేదిక గతంలో అనేక సార్లు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ మందుపై సిటీ సివిల్ కోర్టు 2012లో దీనిని మందు అనొద్దని ఈ మిశ్రమాన్ని "చేప ప్రసాదం" గా వ్యవహరించాలని తీర్పును వెలువరించింది. అంతేకాకుండా చేప ప్రసాదం తయారీ, పంపిణీ పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో జరపాలని ఆదేశించింది. దీన్ని ఎక్కడ పాటించడం లేదు. చేప ప్రసాదాన్ని ఎక్కడా "చేప మందు"గా ప్రచారం చేయరాదని, వీటిని ఉల్లంఘించిన పక్షంలో సర్కారు వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది. సైంటిఫిక్ అథారిటీ లేని చేపమందు ప్రసాదం పంపిణీపై 2019లో మరోసారి హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలైంది.

ఆస్తమా అనేది దీర్ఘకాలమైన జబ్బు దీనికి ఎప్పుడు చికిత్స జరుగుతూ ఉండాలి. ఆస్తమాను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది. ప్రతి ఆయాసం ఆస్తమా కాదు. ఆయాసం, దగ్గులకు అనేక కారణాలు ఉండవచ్చు. వాటిని తెలుసుకొని ఆధునిక చికిత్స పొందవలసిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఆస్తమాకు ప్రస్తుతమున్న వైద్య విధానంలో ఉపశమనమే తప్ప పూర్తి నివారణ అంత తేలిక కాదు. అయినా ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో సరైన అవగాహనతో ఆధునిక చికిత్సా విధానంతో ఆస్తమాను జయించవచ్చని వైద్య నిపుణులంటున్నారు. కాబట్టి చేప ప్రసాదం పంపిణిపై ప్రభుత్వం పునరాలోచించాలి. ఏర్పాట్ల కోసం ప్రజాధనాన్ని వృధా చేయవద్దు. అంతేకాకుండా మత్స్య శాఖ చేప పిల్లల సరఫరాను నిలిపివేయాలి. ఇటీవల భారతదేశంలో సూడో సైన్స్ (అసత్య సైన్స్) ప్రచారం విస్తృతంగా పెరుగుతుంది. పతంజలి ఉత్పత్తులపై తప్పుదారి పట్టించే ప్రకటనలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించిన విషయం తెలిసిందే. ఇలాంటివి ప్రజలను గందరగోళానికి గురి చేస్తాయి.

ప్రపంచంలో ఎక్కడలేని చేప ప్రసాదం భారత్ లోనే ఎలా చలామణి అవుతోందో ప్రజలు కూడా ఒక్కసారి ఆలోచించాలి. ఆస్తమా వ్యాధికి అన్ని జిల్లా కేంద్ర, ఏరియా ఆసుపత్రిలో నిపుణులతో చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయాలి. ఆస్తమా వ్యాధి నివారణకు, చికిత్సకు ఉన్న ఆధునిక వైద్య విధానాలను ప్రజలకు వివరించాలి. గుడ్డిగా నమ్మడం, మూఢ నమ్మకాలు ప్రోత్సహించడం ప్రభుత్వ విధానంగా ఉండకూడదు.

అదేవిధంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 51ఎ(హ) ప్రకారం ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధన, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందింప చేయాలి. ఆస్తమా వ్యాధి లక్షణాలు, ఆస్తమా వ్యాధికి వ్యాప్తి గల కారణాలను ప్రజలకు అవగాహన కల్పించి, నివారణ మార్గాలను తెలియజేయాలి. అప్పుడు ఇలాంటి సైన్స్ లేని మందులకు ప్రజలు దూరంగా ఉంటారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు..

# వేద్ లహోటికి ప్రథమ స్థానం

మన దేశంలో ప్రతిష్టాత్మక ఐఐటిల్లో బిటెక్ సీట్ల భర్తీకి నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితా ల్లో విడుదలయ్యాయి. ఈ ఏడాది ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటి 360 మార్కులకు 355 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. ఐఐటి బాంబే జోన్‌కు చెందిన ద్విజ ధర్మేష్‌కుమార్ పటేల్ 332 మార్కులతో అమ్మాయిల విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలుగు విద్యార్థు లు మరోసారి సత్తా చాటారు. టాప్ టెన్ ర్యాంకర్లలో ముగ్గురు తెలుగు విద్యార్థులు ఉన్నారు.

ఐఐటి మద్రాస్ జోన్‌కు చెందిన బోగలపల్లి సందేశ్ 360 మార్కులకు 338 సాధించి జాతీయ స్థాయిలో మూడో ర్యాం కు సాధించగా, పుట్టి కుశల్‌కుమార్ 334 మార్కులతో ఐదో ర్యాంకు, అల్లడబోయిన ఎస్‌ఎస్‌డిబి సిద్విక్ సుహాస్ 329 మార్కుల తో 10వ ర్యాంకు సాధించారు. గత నెల 26న రెండు సెషన్లల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 1,80,200 మంది హాజరయ్యారు. అందులో 48,248 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వారిలో 7,964 మంది అమ్మాయిలున్నారు. ఐఐటి మద్రాస్ జోన్ నుంచే

అత్యధికంగా 10,255 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆ తర్వాత స్థానాల్లో ఢిల్లీ, బాంబే,రూర్కే, కాన్పూర్, గువహటి జోన్లు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 40 వేల మంది రాయగా, ఈ పరీక్షలో తెలుగు విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల కాగా, ఆదివారం ఉదయం తుది కీ ని విడుదల చేసి, ఆ తర్వాత ఫలితాలను ప్రకటించారు. ఈ ఏడాది జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షకు ఐఐటీ మద్రాస్ నిర్వహించింది. ఫలితాల కోసం https://jeeadv.ac.in వెబ్‌సైట్‌ను చూడవచ్చు. జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఉ



త్తీర్ణులైన వారు ఐఐటీల్లో బి.టెక్ సీట్లకు పోటీ పడేందుకు అవకాశం ఉంటుంది.

మొదటి 10 ర్యాంక్లు సాధించిన టాపర్లు వీళ్లే..

1. వేద్ లహోటి
2. ఆదిత్య
3. భోగలపల్లి సందేష్
4. రిథమ్ కేడియా
5. పుట్టి కుశల్ కుమార్
6. రాజ్‌దీప్ మిశ్రా
7. ద్విజ ధర్మేష్‌కుమార్ పటేల్
8. కోడూరు తేజేశ్వర్
9. దుర్విన్ హేమంత్ దోషి
10. అల్లడబోయిన ఎస్ఎస్‌డిబి సిద్విక్ సుహాస్

# తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో విషాదం



హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన సోదరుడు తలసాని శంకర్ యాదవ్ సోమవారం తెల్లవారుజామున కున్నుమూశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ యాదవ్ సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటూ తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన మృతికి పలువురు బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, శంకర్ యాదవ్ మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఉన్నారు. గతంలో పలు మార్కెట్లకు కూడా ఆయన అధ్యక్షుడిగా పని చేశారు.

# మోడీకి పాక్ ప్రధాని అభినందనలు

వరుసగా మూడవ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీకి పాకిస్తాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ సోమవారం అభినందనలు తెలియజేశారు. 'భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు నరేంద్ర మోడీకి అభినందనలు' అని షరీఫ్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. పాకిస్తాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జహ్రా బలోచ్ శనివారం అనిశ్చిత ప్రకటన నేపథ్యంలో ఈ అభినందన సందేశం వచ్చింది. ప్రధాని మోడీని అభినందిస్తున్నారా అన్న ప్రశ్నకు బలోచ్ 'వారి ఎన్నికల ప్రక్రియపై ఎటువంటి వ్యాఖ్యలూ చేయడం లేదు' అని సమాధానం ఇచ్చారు. కొత్త భారత ప్రభుత్వం అధికారికంగా ప్రమాణ



స్వీకారం చేయనందున అభినందన సందేశాలపై చర్చించడం 'తొందరపాటు' అవుతుందని ఆమె అన్నారు. 'భారత్‌తో సహా తన పొరుగు దేశాలతో సహకార సంబంధాలను పాకిస్తాన్ ఎల్లప్పుడూ వాంఛిస్తుంటుంది.జమ్మూ కాశ్మీర్ ప్రధాన వివాదంతో సహా అన్ని పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక చర్చలను మేము సూచిస్తూనే ఉన్నాం' అని బలోచ్ తెలిపారు. పాకిస్తాన్‌తో సుహృద్భావపూర్వక సంబంధాలను తాము కోరుకుంటున్నామని భారత్ స్పష్టం చేస్తున్నది. అటువంటి చర్చల కోసం పాకిస్తాన్ ముందుగా ఉగ్రవాద, విరోధ రహిత వాతావరణాన్ని సృష్టించాలని కూడా భారత్ స్పష్టం చేసింది.

# మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తి..

# లోక్‌సభ స్పీకర్ పదవి ఎవరికో..!



న్యూఢిల్లీ: కేంద్రంలో నరేంద్రమోదీ కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధాని మోదీ సహా మంత్రుల ప్రమాణస్వీకారం పూర్తయ్యింది. సోమవారం సాయంత్రం జరిగిన క్యాబినెట్ భేటీలో మంత్రులకు శాఖల కేటాయింపు కూడా అయిపోయింది. ఇక మిగిలింది స్పీకర్ ఎంపికనే. గత రెండు పర్యాయాలు బీజేపీకి పూర్తి మెజారిటీ రావడంతో ఆ పార్టీకి చెందిన ఎంపీలే స్పీకర్ పదవులు చేపట్టారు. ఈసారి బీజేపీకి సొంత మెజారిటీ రాకపోవడంతో.. స్పీకర్ పదవి బీజేపీ ఎంపీనే వరిస్తుందా..? లేదంటే మిత్రపక్ష పార్టీలకు దక్కుతుందా..? అనే విషయం చర్చనీయాంశంగా మారింది. చట్టాలను రూపొందించే పార్లమెంట్ ఉభయసభల్లో లోక్‌సభది కీలకపాత్ర. లోక్‌సభను నడపడం స్పీకర్ విధి. అధికార, విపక్ష సభ్యులతో కూడిన ఈ సభను సజావుగా నడపటం అంత సులువేం కాదు. ఈ పోస్టులో ఉన్నవారు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అవిశ్వాస తీర్మానం, పార్టీ ఫిరాయింపులు, కీలక బిల్లులు గట్టెక్కడం లాంటి విషయాల్లో స్పీకర్‌ది కీలకపాత్ర. అందుకే ఇప్పుడు అందరిదృష్టి స్పీకర్ పదవి ఎవరికి దక్కుతుందనే దానిపైనే ఉంది. మోదీ నూతన ప్రభుత్వ ఏర్పాటులో టీడీపీ, జేడీయూ కీలకంగా మారాయి. ఈ క్రమంలో ఆ రెండు పార్టీలు స్పీకర్ పదవి తమకే కావాలని కోరుతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే కేంద్ర మంత్రివర్గంలో హోం, రక్షణ, ఆర్థికశాఖలతోపాటు స్పీకర్ పదవిని తమవద్దే అట్టిపెట్టుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలిసింది. కాబట్టి ఇతర పార్టీలకు స్పీకర్ పదవి దక్కకపోవచ్చనే టాక్ వినిపిస్తోంది. బీజేపీనే స్పీకర్ పదవి చేపడితే రాజస్థాన్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకే మరోసారి అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. అయితే మరోవైపు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది. అలాగని వీరిద్దరిలో ఎవరో ఒకరిని స్పీకర్ పదవి వరిస్తుందని కూడా కచ్చితంగా చెప్పలేం. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా వేరెవరి పేరైనా తెరపైకి వచ్చినా పెద్దగా ఆశ్చర్యపోనక్కర్లేదు. జూన్ 18న లోక్‌సభ తొలి సమావేశాలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. అదేగనుక జరిగితే జూన్ 20 కల్లా స్పీకర్ పోస్టుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కిషన్ రెడ్డికి గనులు..

# రామ్మోహనుడికి విమానయానం..!

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి కొలువు దీరింది. 71 మంది మంత్రులతో ఆదివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రధాని మోదీ.. మంత్రులకు శాఖలు కేటాయించారు. తెలంగాణలోని సికింద్రాబాద్ లోక్ సభా స్థానం నుంచి రెండోసారి గెలుపొందిన బీజేపీ నేత జీ కిషన్ రెడ్డికి బొగ్గు, గనుల శాఖ లభించింది. కరీంనగర్ నుంచీ రెండోసారి ఎన్నికైన బండి సంజయ్ కుమార్‌ను ప్రధాని మోదీ హోంశాఖ సహాయ మంత్రిగా నియమించారు. టీడీపీ నుంచి క్యాబినెట్ లోకి తీసుకున్న కింజారపు రామ్మోహన్ నాయుడుకు పౌర విమానయాన శాఖ, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌కు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి, నర్సాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మకు భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి పదవులు లభించాయి.



**కిషన్ రెడ్డికి బొగ్గు, గనులశాఖ**

సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్ రెడ్డికి బొగ్గు, గనులశాఖలను ప్రధాని మోదీ కేటాయించారు. ఇంతకుముందు పర్యాటక శాఖ మంత్రిగా పని చేశారు. దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ తయారీకి అవసరమైన బొగ్గు సరఫరా చేయడం కిషన్ రెడ్డికి అతిపెద్ద సవాల్ కానున్నది. కోల్ గ్యాసిఫికేషన్, కోల్ బెడ్ మిథేన్ తయారీలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దేశంలో విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తుందని జీ కిషన్ రెడ్డి సోమవారం ఢిల్లీలో మీడియాతో చెప్పారు. తనపై ప్రధాని మోదీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.

2019 ఎన్నికల్లో తొలిసారి సికింద్రాబాద్ లోక్ సభా స్థానం నుంచి గెలుపొందిన కిషన్ రెడ్డి, తాజా సార్వత్రిక ఎన్నికల్లోనూ సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి దానం నాగేందర్‌పై 49 వేల పై చిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన కిషన్ రెడ్డి 1977 నుంచి సాధారణ కార్యకర్తగా బీజేపీలో రాజకీయాల్లోకి ప్రవేశించారు. బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, బీజేవైఎం జాతీయ అధ్యక్షుడిగానూ పని చేశారు. గత ప్రభుత్వంలో హోం, పర్యాటకం, సాంస్కృతికం, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖలను నిర్వహించారు. సికింద్రాబాద్ లోక్ సభా స్థానానికి ఎన్నికవ్వక ముందు 2004 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి రెండుసార్లు, తెలంగాణ అసెంబ్లీకి ఒకసారి ఎన్నికయ్యారు.

**రామ్మోహన్‌కు విమాన యానం**

పార్లమెంటుకు మూడుసార్లు ఎన్నికైన శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడుకు తొలిసారే కేంద్ర పౌర విమానయాన శాఖ అప్పగించారు. గత ప్రభుత్వంలో విమానయానశాఖ నిర్వహించిన జ్యోతిరాదిత్య సింధియాకు టెలి కమ్యూనికేషన్ల శాఖ కేటాయించారు. కింజారపు రామ్మోహన్ నాయుడు.. ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ నేత. 2024లో కేంద్రంలో బీజేపీ తిరిగి అధికారంలోకి రావడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది. శ్రీకాకుళం నుంచి మూడోసారి లోక్ సభకు ఎన్నికైన రామ్మోహన్ నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా ఉన్నారు. ఆయన తండ్రి ఎర్రన్నాయుడు తొలుత టెక్కలి నుంచి శాసనసభకు ఎన్నికవ్వగా, తదుపరి 1996 నుంచి 2004 మధ్య నాలుగు సార్లు శ్రీకాకుళం ఎంపీగా గెలిచారు. కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలో ఎర్రన్నాయుడు గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా పని చేశారు.

**బండికి హోంశాఖ సహాయ మంత్రి**

కరీంనగర్ నుంచి రెండోసారి పార్లమెంటుకు ఎన్నికైన బండి సంజయ్ కుమార్‌ను ప్రధాని నరేంద్రమోదీ హోంశాఖ సహాయ మంత్రిగా నియమించారు. చిన్నప్పటి నుంచి ఆరెస్సెస్ కార్యకర్తగా పని చేస్తూ వచ్చిన బండి సంజయ్.. రెండు సార్లు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గా గెలిచారు. 2014 , 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైనా 2019, 2024 లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించారు. అంతకుముందు 1994, 1999ల్లో కరీంనగర్ అర్బన్ సహకార బ్యాంకు డైరెక్టర్ గానూ గెలుపొందారు.


**పెమ్మసానికి గ్రామీణాభివృద్ధి.. కమ్యూనికేషన్లు..**

గుంటూరు నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికైన టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ ను ప్రధాని నరేంద్ర మోదీ గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రిగా నియమించారు. పెమ్మసాని చంద్రశేఖర్ వృత్తిరీత్యా వైద్యులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంసెట్ లో 27వ ర్యాంకుతో ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ విద్యనభ్యసించిన పెమ్మసాని.. పీజీ కోసం అమెరికాకు వెళ్లారు. గుంటూరు జిల్లా నుంచి సాధారణ వైద్యుడిగా వెళ్లిన పెమ్మసాని.. అమెరికాలో అనతి కాలంలోనే అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన తండ్రి పెమ్మసాని సాంబశివరావు టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగారు.

**భూపతిరాజుకు భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖలు**

నర్సాపురం నుంచి తొలిసారి పార్లమెంట్ కు ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాస వర్మను ప్రధాని నరేంద్రమోదీ భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రిగా నియమించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో పని చేసిన శ్రీనివాస వర్మ.. విశాఖలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఎంఏ చేశారు. 2014లో తొలిసారి భీమవరం మున్సిపాలిటీ కార్పొరేటర్ గా ఎన్నికయ్యారు. 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన మద్దతుతో నర్సాపురం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.

# మోదీ మూడో ప్రభుత్వంలో.. ఏడుగురు మహిళా మంత్రులు



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆదివారం ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మంత్రులున్నారు. వీరిలో ఏడుగురు మహిళలు. గతంలో ఆర్థిక, రక్షణ మంత్రిత్వ శాఖలు నిర్వహించిన రాజ్యసభ సభ్యురాలైన నిర్మలా సీతారామన్‌తోపాటు జార?ండ్‌లోని కోడెర్మా ఎంపీగా రెండుసార్లు గెలిచిన అన్నపూర్ణా దేవి కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో అన్నపూర్ణా దేవి విద్యాశాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మిత్రపక్షమైన అప్నా దళ్ (సోనేలాల్) అధినేత్రి అనుప్రియా పటేల్ కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ తొలి ప్రభుత్వంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రిగా ఆమె పనిచేశారు. మోదీ రెండో ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పార్టీ గెలిచిన ఎంపీ స్థానాల సంఖ్య రెండు నుంచి ఒకటికి పడిపోయింది. మరోవైపు 30 ఏళ్ల రక్షా ఖడ్సే మరో కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మహారాష్ట్రకు చెందిన రాజకీయ నేత ఏక్‌నాథ్ ఖడ్సే కోడలైన ఆమె రేవర్ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచారు. గతంలో సర్పంచ్‌గా, జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఆమె పనిచేశారు. కర్ణాటక నుంచి రెండుసార్లు బీజేపీ ఎంపీగా గెలిచిన శోభా కరంద్లాజే కూడా కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖల సహాయ మంత్రిగా ఆమె ఉన్నారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ధార్ ఎంపీ స్థానం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచిన సావిత్రి ఠాకూర్ ఆదివారం కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ మూడో ప్రభుత్వంలో తొలిసారి మంత్రి పదవిని ఆమె చేపట్టారు. మధ్యప్రదేశ్‌లోని భావ్‌నగర్ ఎంపీగా గెలిచిన 57 ఏళ్ల నిముబెన్ భంబనియా కూడా తొలిసారి కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఉపాధ్యాయురాలైన ఆమె గతంలో భావ్‌నగర్ మేయర్‌తోపాటు స్థానిక బీజేపీలో పలు పదవులు చేపట్టారు. మరోవైపు మోదీ మూడో ప్రభుత్వంలో కేంద్ర మంత్రులుగా ఏడుగురు మహిళలు ఉండగా, గత ప్రభుత్వంలో పది మంది మహిళా మంత్రులు ఉన్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపీలుగా గెలిచారు. అయితే 2019లో ఎన్నికైన 78 మందితో పోలిస్తే ఈసారి మహిళా ఎంపీల సంఖ్య స్వల్పంగా తగ్గింది.

# మోదీ సర్కారులో అత్యంత సంపన్న మంత్రి ఎవరో తెలుసా?

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ నేతృత్వంలో కొత్త క్యాబినెట్ మంత్రులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ మంత్రుల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని. అత్యంత సంపన్న మంత్రిగా నిలిచారు. చంద్రశేఖర్ పెమ్మసాని తన ఆస్తులను రూ.5705 కోట్లుగా చూపించారు. 18వ లోక్‌సభ మంత్రి మండలిలో ఆయనే సంపన్న మంత్రిగా ఉన్నారు. కేంద్ర సహాయ మంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారంచేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అత్యంత సంపన్న ఎంపీ అభ్యర్థిగా కూడా ఆయనే నిలిచారు. కేంద్ర క్యాబినెట్ ర్యాంక్ మంత్రుల్లో మాత్రం.. జ్యోతిరాధిత్య సింధియా రూ.484 కోట్లతో అత్యంత సంపన్న మంత్రిగా నిలిచారు. లోక్‌సభకు ఎన్నికైన వారిలో.. సింధియా రిచ్చెస్ట్ ఎంపీల్లో ఆరవ స్థానంలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన టాప్ 10 రిచ్చెస్ట్ ఎంపీల్లో .. పెమ్మసాని, సింధియా మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.